నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 4 | సంచిక: 308 | మంగళవారం,31 మార్చి 2026 | పేజీలు - 8 | వెల : 3/-




వట్టినాగులపల్లిలో ఆక్రమిత భూముల ప్రదేశాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ బృందం



# ప్రజాపాలనలో.. భూకబ్జాలు!

## భూమి ఇవ్వకుంటే పాతిపెడతారట

### ఖాళీ భూములే కాదు.. నివాస ప్రాంతాలు హాంఫట్

భూమి సరిహద్దులు మార్చేస్తున్నారు.. నిషేధిత జాబితాలో కోటి ఎకరాలు ఉంచారు

వట్టినాగులపల్లి భూములపై మంత్రి పొంగులేటి కన్ను

రాత్రికి రాత్రే నివాసితుల కాంపౌండ్ వాల్ కూల్చివేత

వట్టినాగులపల్లిలో కేటీఆర్ బృందం పర్యటన

తమ గోడు వినిపించిన బాధితులు..

అన్నివిధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చిన రామన్న

2

వాస్తవ తెలంగాణ : అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదల భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ బృందం సోమవారం పర్యటించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడి బాధితులు తమకు ఎదురైన చేదు అనుభవాలని వివరించారు.



## చిచ్చుపెట్టిన.. రాఘువ!

### మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

అవినీతిపై చర్చకు పట్టుపట్టిన బీఆర్ఎస్

మంత్రిని బర్తరఫ్ చేయాలని నినాదాలు

స్పీకర్ పోడియం వద్ద నిరసన

బలవంతంగా లాక్కెళ్లిన మార్షల్స్

2



## జీవో నెంబర్ 317ను.. రద్దు చేయండి



రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ

ఆ జీవోతో వేలాదిమంది ఉద్యోగులకు ఇబ్బందులు

స్థానిక నిబంధనల్లో సమూల మార్పులు చేయాలి

ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వాలి

ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్లిన జాగృతి

3

## ఇబ్రహీంపట్నం వాసి శ్రీపాద లింబాద్రికి జాతీయ ఉగాది పురస్కారం

2

## ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలిపోకూడదు



హైదరాబాద్:వాస్తవ తెలంగాణ :రాష్ట్రంలో ఏ తల్లిదండ్రులు అనాధలుగా మిగిలి పోకూడదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ''తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారి తనం, పర్యవేక్షణ బిల్లు-2026'' కు రాష్ట్ర శాసనసభ ఆదివారం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారనీ, పిల్లలు మాత్రం రెక్కలొచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవడం లేదని అన్నారు. జీవితపు చరమాంకంలో వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కవచంగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. ''మనిషులు బంధాలు... అనుబంధాలను మర్చిపోయి చివరికి పేగు బంధాలను కూడా విస్మరించారు. భౌతిక సుఖాలు, ఆర్థిక ప్రయోజనాలు, సంపద కోసం పాకులాటల్లో మునిగిపోయారు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారు. ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావడం బాధాకరం. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సొసైటీ బహిష్కరించాలి. కన్నవారిని చూసుకోలేనివాడు సమాజంలో బతకడానికి వీల్లేదు. తల్లిదండ్రుల పట్ల భక్తి లేని వారికి భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని ఎంతో బాధ్యతతో, భావోద్వేగంతో ఆలోచన చేసి తీసుకువస్తున్నాం'' అని సీఎం అన్నారు. చూపు లేని తల్లి దండ్రుల చివరి కోరిక అయిన పుణ్యక్షేత్ర దర్శనానికి కావిడిలో కూర్చోబెట్టుకుని తన భుజాలపై తీసుకెళ్లిన శ్రవణ కుమారుడు నేటి సమాజానికి ఆదర్శమన్నారు. రేమండ్స్ కంపెనీ చైర్మెన్, పద్మభూషణ్ అవార్డు గ్రహిత విజరు పథ్ సింఘానియా తాను సంపాదించిన రూ.1,000 కోట్ల ఆస్తిని కొడుకుకు ధారపోసి, అతను చేసిన ద్రోహంతో అనామికుడిగా తనువు చాలించారని ఆవేదన వ్యక్తం చేశారు. ''పిల్లలకు సర్వస్వం ఇచ్చి తప్పు చేశాను. నేను చేసిన తప్పు ఏ తల్లిదండ్రులు చేయకూడదని ఆయన తన ఆత్మకథ ''ఇన్ కంప్లీట్ లైఫ్''లో చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. శ్రవణ కుమారుడి గాథ అజరామరమైతే... వేల కోట్లు సంపాదించినా కన్న వారి ఆదరణలేక అనామకుడిగా కన్నుమూసిన విజయ్ పథ్ సింఘానియా ఉదంతం ఆధునిక సమాజపు చీకటి కోణాన్ని ఆవిష్కరించింది'' అని సీఎం అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. ప్రజా ప్రతినిధులను కూడా ఈ చట్టం పరిధిలోకి తెచ్చామని పేర్కొన్నారు. కొడుకులతో పాటు ఉద్యోగం చేసే కూతుళ్లకు కూడా ఈ చట్టం వర్తిసుందన్నారు. కుటుంబం అంటే కొడుకైనా, కూతురైనా ఇద్దరూ సమానమేనన్నారు. ఆడబిడ్డలకు తల్లిదండ్రులపై ప్రేమ ఉన్నా... మెట్టినింటి బాధ్యతలతో ఏమీ చేయలేకపోతున్నారనే దృష్టితోనే చట్టాన్ని రూపొందించామని వివరించారు. ఈ చట్టంతో వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించేందుకు బలమైన ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. చట్టం తమ ఇంటి మెట్టెక్కకుండానే కన్న వారిని పిల్లలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లు సామాజిక పరివర్తన క్రమంలో మైలురాయని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. ఈ బిల్లును సభ్యులందరూ ఎకగ్రీవంగా ఆమోదించాలని కోరారు. అనంతరం బిల్లుకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు మద్దతు తెలపడంతో సభ ఏక గ్రీవంగా ఆమోదించింది.

**పరిహారం పెంచడం సాధ్యం కాదు**

వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు కూనంనేని సాంబశివరావు, పాయల్ శంకర్, జాఫర్ హుస్సేన్, ఆదినారాయణ చేసిన సవరణలు, ప్రతిపాదనలపై ఈ సందర్భంగా సీఎం వివరణ ఇచ్చారు. వద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చిందనీ, ఆ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదన్నారు. కేంద్రం చేసిన చట్టానికి భిన్నంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ కొత్త చట్టం ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని వ్యాఖ్యానించారు. అయితే మన అభిప్రాయాలను, ఆలోచనలను సభ ద్వారా కేంద్రానికి విన్నవిద్దామని సీఎం పేర్కొన్నారు.

## ఆత్మ విశ్వాసమా? అతి విశ్వాసమా!

### కేటీఆర్ వ్యాఖ్యలపై రాజకీయ చర్చ

మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది

కాంగ్రెస్ లీడర్లే ఈ మాట అంటున్నారు

లీడర్లలో ధీమా.. కేడర్‌లో ఉత్సాహం

రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ

2



రాజకీయాల్లో ఆత్మవిశ్వాసం ఉండటం నాయకుడికి ఎంతో అవసరం. కానీ అదే ఆత్మవిశ్వాసం అతి విశ్వాసంగా మారి ప్రత్యర్థులను వెక్కిరించే స్థాయికి చేరితే, అది రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది.ప్రస్తుతం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఇదే అంశంపై చర్చను రేపుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ప్రతి సభలోనూ ధీమాగా చెబుతున్నారు. పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం నాయకుడిగా సహజమే. అయితే, "ఇది నేను చెప్పడం కాదు... కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారు" అనే వ్యాఖ్య ఇప్పుడు రాజకీయ విశ్లేషకుల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. వాస్తవ తెలంగాణ :



# చిచ్చుపెట్టిన.. రాఘువ!

- అవినీతిపై చర్యకు పట్టుపట్టిన బీఆర్ఎస్
- మంత్రిని బర్తరఫ్ చేయాలని నినాదాలు
- స్పీకర్ పోడియం వద్ద నిరసన
- బలవంతంగా లాక్కెళ్లిన మార్షల్స్

## మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

**వాస్తవ తెలంగాణ :** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసన మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఒక్క రోజు సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరిస్తున్నట్లుగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ అవినీతి, అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వారిని నిన్న సస్పెండ్ చేసింది. అసెంబ్లీ సెషన్ ముగిసేవరకూ సమావేశాలకు హాజరుకాకుండా బహిష్కరించింది. దీంతో పొంగులేటి కంపెనీ అవినీతిపై సోమవారం మండలిలో బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. పొంగులేటిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో స్పష్టమైన సమాధానం చెప్పలేని ప్రభుత్వం ఏకంగా మండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇలా మండలి సభ్యులపై సస్పెన్షన్ వేటు పడటం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా, సస్పెన్షన్‌కు నిరసగా బీఆర్ఎస్ మండలి సభ్యులు చైర్మన్ పోడియం వద్ద నిరసన తెలిపారు. ఈ క్రమంలో మండలి సభ్యులను మార్షల్స్ బలవంతంగా లాక్కెళ్లారు.

### మండలి గేటు వద్ద నిరసనలు

కాగా, అంతకుముందు మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోందని.. దీనిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు శాసనమండలి భవనం వద్ద ఆందోళనకు దిగారు. మంత్రి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించడంతో మండలి వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలి, అక్రమాలకు బాధ్యత వహించాలి', 'ప్రజాస్వామ్యాన్ని కాపాడాలిసి అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మంత్రిపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆయన ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత కోల్పోయారని ఎమ్మెల్సీలు మండిపడ్డారు. కాగా, సభ్యులు ప్లకార్డులతో నిరసన తెలపడాన్ని మార్షల్స్ అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం మీడియాతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ.. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న ఆరోపణల విషయంలో ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ఆరోపణలకు నైతిక బాధ్యత వహించి మంత్రి రాజీనామా చేసే వరకు పోరాటం ఆగదని... సభ లోపల, బయట నిరసనను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



# ఆత్మవిశ్వాసమా? అతి విశ్వాసమా!

- మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- కాంగ్రెస్ లీడర్లే ఈ మాట అంటున్నారు
- లీడర్లలో ధీమా.. కేడర్‌లో ఉత్సాహం
- రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ

కేటీఆర్ వ్యాఖ్యలపై రాజకీయ చర్చ

రాజకీయాల్లో ఆత్మవిశ్వాసం ఉండటం నాయకుడికి ఎంతో అవసరం. కానీ అదే ఆత్మవిశ్వాసం అతి విశ్వాసంగా మారి ప్రత్యర్థులను వెక్కిరించే స్థాయికి చేరితే, అది రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఇదే అంశంపై చర్చను రేపుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ప్రతి సభలోనూ ధీమాగా చెబుతున్నారు. పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం నాయకుడిగా సహజమే. అయితే, "ఇది నేను చెప్పడం కాదు... కాంగ్రెస్ నాయకులే చెబుతున్నారు" అనే వ్యాఖ్య ఇప్పుడు రాజకీయ విశ్లేషకుల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

**వాస్తవ తెలంగాణ :**

### కాంగ్రెస్ నేతలే చెబుతున్నారు...

కేటీఆర్ మాటలప్రకారం.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే తమ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలవదని భావిస్తున్నారట. తెల్లారి లేవగానే ఫోన్ చేసి "వచ్చేది మీరే" అని చెప్పినట్లు ఆయన సూచనలు చేయడం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. విన డానికి ఆసక్తికరంగా ఉన్నా, వాస్తవ రాజకీయాల్లో ఇది ఎంతవరకు నిజమో అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సాధారణంగా రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీ నాయకుల మాటలను నమ్మడం అరుదు. వారు చెప్పే మాటల్లో వ్యూహం,వ్యంగ్యం లేదా రాజకీయ లెక్కలు ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాంటి సందర్భాల్లో వారి వ్యాఖ్యలను ఆధారంగా తీసుకుని భవిష్యత్తును నిర్ణయించుకోవడం కొందరికి రిస్క్‌గా కనిపిస్తోంది.

### గ్రౌండ్ రియాలిటీ ముఖ్యం..

ఇటీవల అసెంబ్లీలో ప్రభుత్వం తరపున బీఆర్ఎస్ నాయకులపై వివిధ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పిస్తుండగా, కేటీఆర్ మాత్రం కాంగ్రెస్ నాయకుల మాటలను ఉదాహరణగా చూపిస్తూ "వాళ్లకే భయం పట్టుకుంది" అని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ప్రజల్లో పార్టీపై ఉన్న అభిప్రాయం, గ్రౌండ్ స్థాయి పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలపై స్పందన వంటి అంశాలే అసలు సూచికలు. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఆధారంగా తీసుకుని ముందస్తు విజయోత్సాహం వ్యక్తం చేయడం కంటే, ప్రజల విశ్వాసం గెలుచుకోవడం ముఖ్యం అనే అభిప్రాయం వినిపిస్తోంది.

### కలలు కనడం సరే.. జాగ్రత్త అవసరం

రాజకీయాల్లో విజయం సాధించాలనే ఆశ కలగడం సహజం. కానీ ఆ ఆశను వాస్తవ పరిస్థితులతో సమన్వయం చేయడం నాయకత్వానికి కీలకం. ప్రత్యర్థుల మాటలను ఆధారంగా తీసుకుని భవిష్యత్తును ఖాయం చేసుకోవడం కొన్నిసార్లు రాజకీయంగా ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. చివరికి ఇది ఆత్మవిశ్వాసమా లేక అతివిశ్వాసమా అన్నది కాలమే నిర్ణయించనుంది. ప్రస్తుతం మాత్రం కేటీఆర్ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది

# ఇబ్రహీంపట్నం వాసి శ్రీపాద లింబాద్రికి జాతీయ ఉగాది పురస్కారం

**వాస్తవ తెలంగాణ :**జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : తెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తంగా ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలిం భవన్ లో తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాంస్కృతిక ఉత్సవాలు 2026 అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగంలో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖులకు పురస్కారాలు అందజేశారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన శ్రీపాద లింబాద్రికి ఉగాది జాతీయ నంది అవార్డు వరించింది. ప్రపంచ పఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతి వంగల కృష్ణ ఆచార్యులు, ప్రముఖ హాస్య నటుడు నంద, సహజ నటి గుంటుక రాధిక, జాతీయ యువజన అవార్డు గ్రహీత కిరణ్ కుమార్, తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చేతుల మీదుగా శ్రీపాద లింబాద్రి అందుకున్నారు.





అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదల భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ బృందం సోమవారం పర్యటించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడి బాధితులు తమకు ఎదురైన చేదు అనుభవాలని వివరించారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగారని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు. హైకోర్టుకు వెళ్తే పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించిందని తెలిపారు. తమకు రక్షణ కల్పించిన పోలీస్ అధికారికి క్షణాలలో బదిలీ చేశారని కెటిఆర్ ముందు ఆయన వాపోయారు. దీనిపై స్పందించిన కెటిఆర్ భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు.

**వాస్తవ తెలంగాణ :**



# ప్రజాపాలనలో భూకబ్జాలు!

## భూమి ఇవ్వకుంటే పాతిపెడతారట

- ఖాళీ భూములే కాదు.. నివాస ప్రాంతాలు హాంఫట్
- భూమి సరిహద్దులు మార్చేస్తున్నారు
- నిషేధిత జాబితాలో కోటి ఎకరాలు ఉంచారు
- వట్టినాగులపల్లి భూములపై మంత్రి పొంగులేటి కన్ను
- రాత్రికి రాత్రే నివాసితుల కాంపౌండ్ వాల్ కూల్చివేత
- వట్టినాగులపల్లిలో కేటీఆర్ బృందం పర్యటన
- తమ గోడు వినిపించిన బాధితులు
- అన్నివిధాల అండగా ఉంటామన్నా రామన్న



### ఇక్కడ బాధితులెందరో..

సతీశ్ షా వంటి ఎందరో బాధితులు ఇంకా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. నేనే రాజు.. నేనే మంత్రి.. మా రాజ్యం ఇష్టమొచ్చినట్లు చేస్తామనేలా ధిక్కార ధోరణితో రాష్ట్రంలో గూండాగిరి రాజ్యం కొనసాగుతుందని మండిపడ్డారు. పొంగులేటి అక్రమాలపై సభాసంఘం వేయమని కోరుతున్నామని అన్నారు. వందల క్రషర్లు కొనసాగుతున్నాయని, సభాసంఘం వేయాలని కోరుతున్నామని తెలిపారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో చేర్చడంపై గవర్నర్ వద్దకు వెళ్తామని స్పష్టం చేశారు. అవసరమైతే కోర్టుకు వెళ్తామని.. న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. తమకు కూడా పోలీసు అధికారి గతి పడుతుందేమోనని పోలీసులు భయపడుతున్నారని కేటీఆర్ తెలిపారు. పోలీసులు ప్రజల వైపు నిలబడాలి.. అక్రమాలకు అండగా నిలబడవద్దని కోరారు. నిజాం కాలం నుంచి ఉన్న భూములను నిషేధిత జాబితాలో పెట్టారని పలువురు బాధపడుతున్నారని తెలిపారు. తమ పేర్లు బయటపెట్టవద్దని వారు కోరుతున్నారని పేర్కొన్నారు. పొంగులేటి బాధితుల పేర్లు బయటపెట్టకుండా.. బీఆర్ఎస్ లీగల్ సెల్ ద్వారా న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. కోటి ఎకరాల భూమి అక్రమంగా గుంజుకోవాలనే యత్నాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీబీసీఐడీ ఎంక్వైరీ వేసి పొంగులేటిని కాపాడాలని చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. మంత్రి రాజీనామా చేస్తేనే సీబీసీఐడీ నిష్పక్షపాతంగా పనిచేస్తుందని చెప్పారు. భూకుంభకోణాలు, మైనింగ్ కుంభకోణాలను బయటపెడతామని హెచ్చరించారు. గవర్నర్ వద్దకు వెళ్లి జరుగుతున్న అక్రమాలను వివరిస్తామని తెలిపారు.

### కీలక నేతలతో కేటీఆర్ భేటీ

నార్సింగి సర్కిల్ పరిధిలోని పుప్పాలగూడలో ఉన్న జయభేరి టెంపుల్ ట్రీ విల్లాలో ఉన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏర్పాటు చేసిన ఈ 'బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ కు బీఆర్ఎస్ కీలక నేతలు వెళ్లారు. నేతలు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు కృష్ణారావు, పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి తదితరులు వెళ్లినవారిలో ఉన్నారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాలు, అసెంబ్లీ, మండలిలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న ఆరోపణలు, సభలో ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎలా తిప్పికొట్టాలనే అంశంపై నేతలు ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో పార్టీ శ్రేణులను ఎలా సమన్వయం చేయాలనే దానిపై కేటీఆర్ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

# జీవో నెంబర్ 317ను.. రద్దు చేయండి

## రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ

- ఆ జీవోతో వేలాదిమంది ఉద్యోగులకు ఇబ్బందులు
- స్థానిక నిబంధనల్లో సమూల మార్పులు చేయాలి
- ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్ ఇవ్వాలి
- ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్లిన జాగృతి



**వాస్తవ తెలంగాణ :** జీవో నం.317 బాధితులకు వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ రాశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 డిసెంబర్ 6న జారీ చేసిన జీవో నం.317 వల్ల వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. జీవో 317ను వెంటనే రద్దు చేసి ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ అంశంపై అప్పటి సీఎం కేసీఆర్ లేఖ రాసిన విషయాన్ని కవిత గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. జీవో 317ను సమీక్షించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ విషయాన్ని కాంగ్రెస్ స్పష్టంగా పొందుపరిచినట్లు కవిత పేర్కొన్నారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు గతంలో ఈ బాధితులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని కవిత లేఖలో గుర్తు చేశారు. జీవో 317 వల్ల ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు. స్థానికతను గుర్తించే నిబంధనల్లో సమూల మార్పులు చేసి.. ఉద్యోగులకు సొంత జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వాలని కవిత లేఖలో పేర్కొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 3890 కేసుల పరిష్కారం

ప్రజలకు త్వరిత న్యాయం అందించడమే లక్ష్యం : జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్



**వాస్తవ తెలంగాణ :** సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 30 . సూర్యాపేట జిల్లా ఈ నెల 28-03-2026 న జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కేసులను వేగవంతంగా పరిష్కరించడంలో పోలీస్ శాఖ, న్యాయ విభాగం మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో విశేష ఫలితాలు సాధించబడినవి. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహించబడిందని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 3890 కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ఎం.వి యాక్ట్ డి డి కేసులు : 1845, ఈ పెట్టి కేసులు 1463 ఐపిసి కేసులు 498, ఎస్ఎల్ఎల్ కేసులు 84 పరిష్కరించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా ప్రజల సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు. అదేవిధంగా, ప్రజలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందగలరని, భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాలు కూడా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఏప్రిల్ 3న భారీ హిందూ సమ్మేళనం

కరపత్రాలను పంపిణీ చేసిన కార్యకర్తలు




**వాస్తవ తెలంగాణ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 30): హిందూ సమాజమంతా ఏకతాటిపై రావాలని లక్ష్యంతో ఏప్రిల్ 3న (శుక్రవారం) నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో భారీ హిందూ సమ్మేళనం నిర్వహిం చనున్నారు. స్థానిక చంద్రారెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుందని, ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, కోరుతూ అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో హిందూ సమ్మేళన కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారుకోరారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

**వాస్తవ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 30 మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో అదేవిధంగా మండల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి తక్షణమే క్లియర్ చేయాలని, కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ ,భోజనం, డిన్నర్ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా



ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం కు చెందిన గుండ్ల ఉపేందర్ తాను ఎన్నో ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూమి వేరొకరి పేరు మీద పట్టా మార్పు జరిగిందని అట్టి భూమి తిరిగి తన పేరు మేరు మీద మార్పు చేసి పట్టా పాసు పుస్తకము ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. గంగారం మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు స్తానికంగా ఉన్న ఫర్టిలైజర్ దుకాణ యజమానులు ఎరువులను ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని, అదేవిధంగా తమ గ్రామానికి కేటాయించిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని వేరే గ్రామానికి తరలించారని తమపై అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారని, మొక్క జొన్న తక్కువ ధరకు కొనుగోలు చేసి చెల్లిస్తున్నారని అట్టి ఫర్టిలైజర్ యజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. గార్ల మండలం బాలాజీ తండ కు చెందిన సరోజ తనకు గతంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చినట్లు రికార్డులో చూపిస్తుందని కానీ ఇప్పటివరకు తనకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కాలేదని రికార్డులను పరిశీలించి తనకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా న్యాయం చేయాలని కోరారు. సీరోలు మండలం సీత్లా తండ గ్రామ పంచాయతీ అందనాల వీడు కు చెందిన అంగోతు లచ్చు తనకున్న 2.20 ఎకరాలకు 2024 సంవత్సరము నుండి ఇప్పటివరకు తన ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ అవట్లేవని పరిశీలించి తనకు రైతు భరోసా డబ్బులు ఇప్పించగలరని కోరారు ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన (168) దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పాల్గొన్నారు.

## గడి బురుజుల స్థలాల రక్షణకు ఉద్యమాలే శరణ్యం..!

**వాస్తవ తెలంగాణ :**జగిత్యాల ప్రతినిధి, మార్చి 30 : చారిత్రాత్మక కోరుట్ల గడి బురుజుల స్థలాల పరిరక్షణకు ఉద్యమాలే శరణ్యమని కోరుట్ల అఖిలపక్ష, ప్రజాసంఘాలు ఐక్యవేదిక నేతలు తీర్మానించారు. సోమవారం స్థానిక గంగంపేట ముదిరాజ్ సంఘ భవనంలో అఖిలపక్ష, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు సమావేశమయ్యారు. ముందుగా గడి బురుజుల కాలం నుండి అక్కడే పూజలు అందుకుంటున్న మైసమ్మ తల్లికి నాయకులు ప్రత్యేక పూజలు చేసి, అనంతరం సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చారిత్రాత్మక కట్టడాల గడి బురుజుల స్థలాలను అమ్ముకోవాలని చూస్తున్న రియల్టర్లు, వారికి సహకరిస్తున్న కొందరు రాజకీయ పార్టీల నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. పలువురు నాయకులు, పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ.. గడి బురుజులు, కోనేరు చాళక్యుల కాలం నాటి సంపద అని, శిథిలావస్థకు చేరిన బురుజులు, కోనేరు వాటి స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కోరుట్ల ప్రజలపై వుందని అన్నారు. ఆనాటి కాలంలో పర్యవేక్షకులుగా వున్న భూస్వాములు నేడు బురుజులకు సంబంధించిన గ్రామకంఠ, ఆబాది స్థలాలకు తాము పట్టాదారులమని అమ్మకాలు చేస్తున్న వారి మాటలను ప్రజలు, పాలకులు నమ్మవద్దని అన్నారు.





ఇంతకాలంగా గడి బురుజుల స్థలాలకు పర్మిషన్లు లేకుండా నిషేధం విధించిన ప్రభుత్వం, పురావస్తు శాఖ ఇప్పుడు కొందరు బడా నాయకుల అండతో రియల్టర్లు ఈ తతంగం చేస్తున్నారని ఆరోపించారు. విజయదశమి పండుగ సందర్భంగా పట్టణ ప్రజలు ప్రత్యేకంగా మహిశసూర వధ కార్యక్రమాన్ని గడి స్థలాలలో ఎంతో కోలాహలంగా జరుపుకుంటారని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు, నాయకులు కండ్లు తెరిచి, ఈ స్థలాలలో కూరగాయల మార్కెట్, ఆహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. గడి బురుజుల స్థలాలలో ఇచ్చిన విఎల్టీ నంబర్లను రద్దు చేయాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అఖిలపక్ష, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ధర్నాకు దిగారు. లక్షలాది రూపాయల లంచాలతో గడి స్థలాలలో విఎల్టీ నంబర్లు వేసిన అధికారులను సస్పెండ్ చేయాలని, విఎల్టీలను వేంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డా.పేట భాస్కర్, ఎండి ముజాహిద్, తుమ్మలపల్లి శ్రీనివాస్, చింత భూమేశ్వర్, ప్రముఖ న్యాయవాది బోయిని సత్యం, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, బిజేపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీనారాయణ, సిపిఐ నేత సుతారి రాములు, సిపిఎం పట్టణ అధ్యక్షుడు కుంచెం శంకర్, బిఆర్ఎస్ నాయకులు భూపెల్లి నాగేశ్వరరావు, కృష్ణంరాజు, ఎన్ఎచ్ఎఫ్ అధ్యక్షుడు షాహేద్ మహ్మద్ షేక్, టిడిపి నాయకులు పోతని సత్యం, వివిధ సంఘాల నాయకులు ముజబీర్ రెహమాన్, ఉప్పుగండ్ల అశోక్, పిట్టల రాజం, బెక్కెం అశోక్, రాజు, మ్యాకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటమున్సిపాలిటీ బడ్జెక్ట్ రూ 107.30 లక్షలు

### అభివృద్ధికి అందరూసహకరించాలి మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి

**వాస్తవ తెలంగాణ :**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 30 .సూర్యాపేట మున్సిపాలిటీ నూతన పాలక మండలి ఎన్నిక అయ్యిన తదుపరి మొదటి సమావేశం 2025-26 ఆర్థిక సంవత్సరం



సవరణ మరియు 2026-27 సంవత్సరం ముసాయిదా బడ్జెక్ట్ సమావేశాన్ని పట్టణంలోని రవి మహల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశ పెట్టినరూ 107.32 లక్షల బడ్జెక్ట్ ను ఆమోదం తెలిపారు, ఈ సందర్భంగామున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి మాట్లాడుతూ పురపాలక సంఘము సూర్యాపేట నకు 2026-27 సంవత్సరానికి ఇంటి పన్నులద్వారా రూ 1775 లక్షలు, స్టాంపు డ్యూటీ ద్వారా రూ 600 లక్షలు ఆదాయము నాన్ -ట్యాక్స్ ల ద్వారా అద్దెల ద్వారా రూ 204.50 లక్షలు, పరిశుద్ధ్య విభాగం ద్వారా రూ 111.50 లక్షలు పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా రూ 1568.50 లక్షలు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ 330.50 లక్షలు, డిపాజిట్ లు, రుణాల రూపంలో రూ 110 కోట్లు, నాన్ ప్లాంట్ నిధులు రూ 620 లక్షలు, ప్లాన్ నిధులు రూ 5170 లక్షలు, ఇతర నిధులు రూ 240 లక్షలు. మొత్తం కలిపి రూ 10730 లక్షల అంచనా బడ్జెక్ట్ ను రూపొందించుట జరిగింది అన్నారు,అదే విధంగా వొచ్చిన ఆదాయం లో సిబ్బంది వేతనాలకు రూ 1420 లక్షలు, పరిశుద్ధ్య నిర్వహణకు రూ 522 లక్షలు, విద్యుత్ ఛార్జిలకు రూ 344 లక్షలు, రుణాలు చెల్లింపులకురూ 406 లక్షలు, గ్రీన్ బడ్జెక్ట్ కు రూ 459 లక్షలు, ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ కు రూ 445 లక్షలు, సాధారణ పరిపాలన కు రూ 219.20 లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగం ఖర్చుకు రూ 7.50 లక్షలు, 1/3 బ్యాలెన్స్ బడ్జెట్ వేయం కు రూ 255.77 లక్షలు ప్రజా సౌకర్యల ఖర్చు కు రూ 65.73 లక్షలు,అభివృద్ధి పనులకు రూ 445.80 లక్షలు, డిపాజిట్లు, రుణాలు చెల్లింపుకు రూ 110 లక్షలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం నుండి రాబోవు నాన్ ప్లాన్ గ్రాంట్ క్రింద అభివృద్ధి పనులకు రూ 620 లక్షలు, ప్లాన్ గ్రాంట్ క్రింద పనులకు రూ 2460 లక్షలు, ఇతర నిధుల క్రింద అభివృద్ధి పనులకు రూ 2950 లక్షలు మొత్తం రూ 10730 లక్షలు కేటాయించుట జరిగింది అన్నారు, మున్సిపాలిటీ కి వొచ్చే ప్రధాన ఆదాయం మొత్తం కూడ సిబ్బంది జీతభత్యాలు, కరెంట్ బిల్లుల చెల్లింపులు, పరిశుద్ధ్య,నీటి సరఫరా, పండుగలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ కు ఖర్చు అవుచున్నాయి అని అన్నారు,పట్టణభివృద్ధికి ఆదాయ సమకూర్చొకొని అభివృద్ధి చేసుకొనుటకు ప్రజలు, ప్రజా ప్రతి నిధులు, మున్సిపాల్ పాలక మండలి సభ్యులు సహకరించాలి అన్నారు, అనంతరం మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు, ఇట్టి సమావేశంలో కౌన్సిలర్ లు తమ వార్డు సమస్యలను ఛైర్పర్సన్ మరియు కమీషనర్ ద్రుష్టి కి తీసుకొని వొచ్చారు, ఈ కార్యక్రమంమలు మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ యం. డి. షఫీ ఉల్లా, మున్సిపల్ కమిషనర్ సి. ఎచ్. హన్మంత రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యేల పై అనుచిత వాఖ్యలు హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం





**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత మంత్రి వివేక్ వెంకటస్వామి మరియు వరంగల్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్దేశిస్తూ అసెంబ్లీలో అనుచిత వాఖ్యలు చేస్తూ తుపాకీతో కాల్చేస్తాను అని సైగలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసి ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని చెప్పని యెడల పాడి కౌశిక్ రెడ్డి అనే పిచ్చోడిని సమాజం నుండి వెలివేయాలని ఇలాంటి పిచ్చోడిని ఎక్కడ తిరిగిన చెప్పులతో భౌతికంగా కూడా దాడులు చేస్తాము అని ఇంకా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని హెచ్చరించడం జరిగింది, రాష్ట్రంలో కౌశిక్ రెడ్డి ఎక్కడ కనిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చెప్పులతో స్వాగతము పలకాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్, ఓబీసీ సెల్ అధ్యక్షులుగువ్వ రవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉదండపురం సత్యనారాయణ మాజీ కౌన్సిలర్స్ నడికొప్పు నాగరాజు (చాప రాజు) ముదిరాజ్,జాకట దేవరాజు,కౌడే మహేష్ కురుమ,నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్,రామన్న గారి రాఘవేందర్ గౌడ్,రామన్న గారి సంతోష్ గౌడ్,మోహన్ ముదిరాజ్, గర్దస్ నరేందర్, మహిళా అధ్యక్షురాలు ప్రేమలత, నడికోప్పు రంజిత్ ముదిరాజ్, దుబ్బ రామస్వామి ముదిరాజ్, నవీన్, యూత్ కంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, గుండా శ్రీధర్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఆరీఫ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వినోద,మల్లిశ్వరి,రేణుక,చిన్న రేణుక,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.


# నైపుణ్యాల అభివృద్ధి ద్వారానే ఉన్నతమైన జీవితం





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా కేంద్ర మానవ వనరులు మరియు యువజన వ్యవహారాల శాఖ సహకారముతో తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ విభాగాలు రెండు, మూడు మరియు నాలుగుల ఆధ్వర్యంలో కలవకూర్, మల్కాపూర్ మరియు అంగడిపేట గ్రామాలలో జరుగుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరాలలో భాగంగా నాయకత్వ లక్షణాలు నైపుణ్యాల అభివృద్ధి అనే అంశంపై సోలాపూర్ కు చెందిన జ్ఞాన ప్రబోధిని ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోలాపూర్ కు చెందిన జ్ఞాన ప్రబోధిని స్వచ్ఛంద సంస్థ జాయింట్ సెక్రెటరీ అమూల్ గాంగిలి మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే ఉన్నత స్థానానికి ఎదగగలుగుతాడని, నైపుణ్యాల ద్వారానే యువత సరియైన ఉపాధి అవకాశాలను పొందడానికి వీలుంటుందని తెలిపినారు. నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాల అభివృద్ధి ద్వారానే యువత దేనినైనా సాధించగలుగుతుందని, యువత నేడు మీడియా ప్రభావానికి లోను కాకుండా ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకొని ముందుకు సాగాలని, దేశ నిర్మాణము యువత పైననే ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. నాయకత్వ లక్షణాలు మరియు నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించి ఎన్ఎస్ఎస్ వాలంటీలచే నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను ప్రత్యక్షంగా చేయించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపినారు. అమూల్ గంగిలి బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ జాతి నిర్మాణంలో స్త్రీల పాత్ర ప్రధానమైందని, మహిళలు నేటి సమాజంలో లక్ష్యాన్ని నిర్ణయించుకుంటే ఏ స్థాయికైనా ఎదగగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

# నాగారం ఓల్డ్ విలేజ్ బంగారు మైసమ్మ 10వ వార్షికోత్సవం లో నాగారం బీజేపీ నాయకులు..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం గ్రేటర్ హైద్రాబాద్ నాగారం 5వ డివిజన్ లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నాగారం 5వ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శిలు మామిడి జంగారెడ్డి ,పోతం శెట్టి వెంకటేశ్వర్ పటేల్, ఉపాధ్యక్షులు కర్ర వెంకటేశ్వర్ పటేల్ పాల్గొనడం జరిగింది.

# జాతి నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ పాత్ర అద్వితీయమైనది






**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు రెండు ,మూడు మరియు నాలుగు ఆధ్వర్యంలో దత్తత గ్రామాలైన కలవకూర్, మల్కాపూర్, అంగడిపేట గ్రామాలలో జరుగుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరాలలో జాతి నిర్మాణములో ఎన్ఎస్ఎస్ పాత్ర అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యువజన సంఘాల నాయకుడు డాక్టర్ కూన వేణు మాట్లాడుతూ కులము, మతము, భాష, ప్రాంత భేదాలు లేకుండా నిరంతరము ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామాజిక సేవలో పాల్గొనడం అభినందనీయమని, దేశ నిర్మాణము, జాతి నిర్మాణము లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర ప్రధానమైనదని పేర్కొన్నారు. వాలంటీర్లు స్వచ్ఛందంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసుకొని, ఏడు రోజులపాటు గ్రామీణ ప్రజల్లో వివిధ అంశాలపై చైతన్య పరచడము ,సాంఘిక, ఆర్థిక, సామాజిక దురాచారాలపై వారిలో అవగాహన కల్పించుటకు, పర్యావరణము, అంటువ్యాధుల వంటి వాటిపై ప్రజలలో చైతన్యం తీసుకుని వచ్చి వారిని దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయుటకు ఎన్ఎస్ఎస్ నిరంతరంగా ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. బాలికల శీతాకాల శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఉన్నతమైన లక్ష్యాలను నిర్ణయించుకొని సమాజ నిర్మాణములో మీరు కూడా భాగస్వాములు కావాలని, లక్ష్యాలను నిర్ణయించుకుంటే సాధ్యము కానిది ఏదీ లేదని పేర్కొన్నారు. ఎక్కడైతే మహిళ పూజించబడుతుందో అక్కడ ఉన్నతమైన సమాజం ఏర్పాటు కావడానికి అవకాశం ఉంటుందని ,మహిళలుపూజించబడుతున్నటువంటి మనదేశంలో మహిళలకు ఉన్నతమైన గౌరవం ఉందని ,దానిని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించవలసిన బాధ్యత మీదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రాతంలో సృజన స్కూల్ తోనే పిల్లల్లో మార్పు మొదలైంది రఘునందన్ చారిటీ తో పేద మధ్య తరగతి విద్యార్థులకు నేర్పరి,సృజనాత్మకత సొంతం..ముఖ్య అతిథిగా రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ ప్రాంతంలో కీశే.రఘునందన్ రెడ్డి సృజన స్కూల్ ఏర్పాటుతో సరికొత్త మార్పు మొదలైందని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలకు సైతం ఇంగ్లీషు మీడియంతో కూడిన ప్రైవేటు విద్యను అందించిన ఘనత కూడా వారికే దక్కుతుందన్నారు. ఉప్పల్‌లోని శిల్పారామంలో సృజన హైస్కూల్ వార్షి కోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రజితాపరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. విద్యను ఒక వ్యాపారంగా కాకుండా ఈ ప్రాంతంలో రఘునందన్‌రెడ్డి ఒక చారిటీగా సృజన స్కూల్‌ను నడిపించారని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి గుర్తు చేశారు. వారి కుటుంబ సభ్యులు అదే స్ఫూర్తితో నడిపించాలని కోరారు. క్రమశిక్షణే పునాది - విద్యే ఆయుధం... సృజన స్కూల్ వార్షికోత్సవం లో ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి . పిలుపు మత్తు వదలండి - మైదానానికి రండి.. మత్తు వదలండి - చదువుతో సత్తా చాటండి అనే నినాదం కేవలం ఒక మాట కాదు, అది రేపటి తరానికి ప్రాణవాయువు కావాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. సృజన పాఠశాల వార్షికోత్సవంలో రజిత రెడ్డి మాట్లాడిన మాటలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ఆలోచింపజేశాయి. సెల్ ఒక ఆధునిక నరకం అని ?నేటి కాలంలో పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలవుతుండటం పై రజిత పరమేశ్వర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తూ, సెల్ అంటేనే నరకం అని అభివర్ణిస్తూ, పిల్లలకు



మొబైల్ ఇచ్చే సంస్కృతిని తల్లిదండ్రులు మానుకోవాలని సూచించారు. ఇంట్లో టీవీ ప్రభావం వల్ల కూడా సమాజంలో నేరప్రవృత్తి పెరుగుతోందని రజిత పరమేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. మొక్కై వంగనిది మానై వంగునా అనే సామెతను గుర్తు చేస్తూ, చిన్నప్పటి నుండే పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలని రజిత పరమేశ్వర్ రెడ్డి కోరారు. కేవలం ఫీజులు కట్టడమే కాకుండా, పిల్లలతో సమయం గడపాలని, వారి స్నేహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయుడు కొట్టగానే ఫిర్యాదు చేసే ధోరణి మారాలని, క్రమశిక్షణ కోసం బెత్తం పట్టడంలో తప్పు లేదని అభిప్రాయపడ్డారు. తన చిన్నతనంలో ఉపాధ్యాయుడు కొట్టిన సంఘటనను గుర్తు చేసుకుం టూ, ఆ క్రమశిక్షణే తనను ఈ స్థాయిలో నిలబెట్టి ందని తెలిపారు. పాఠశాలలను దేవాలయాలుగా భావించి, అంకితభావంతో చదివితేనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పని చేసినప్పుడే విద్యార్థి దశలో మార్పు వచ్చి మంచి సమాజం నిర్మితమ వుతుందని రజిత పరమేశ్వర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ శ్రీమతి శ్రీలత రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ రెడ్డి , వైస్ చైర్మన్ సుజీత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ అలేఖ్య రెడ్డి , ప్రిన్సిపల్ ప్రతిభ , మరియు టీచర్స్, స్థానిక నాయకులు లింగంపల్లి రామకృష్ణ , తుమ్మల దేవి రెడ్డి, అల్వాల్ భాస్కర్గారు , అలుగు అనిల్, విజయ్ కుమార్, రాజు, ప్రశాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గూడెం బ్రదర్స్ అక్రమాలు బట్టబయలు చేస్తాం: కాటా

## హరీశ్ రావు నిజాయితీగా ఉంటే మధుసూదన్ రెడ్డి వ్యవహారంపై సీబీసీఐడీ విచారణకు కోరాలి

## అక్రమాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని,సిట్ ఏర్పాటు చేయాలి



**పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. అసెంబ్లీలో మైనింగ్ అంశంపై చర్చ జరిగినప్పుడు వందల కోట్ల రూపాయల అవినీతిని చిన్న తప్పుగా పేర్కొనడం సరైంది కాదని ఆయన విమర్శించారు. హరీశ్ రావు నిజాయితీగా ఉంటే మధుసూదన్ రెడ్డి వ్యవహారంపై సీబీసీఐడీ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించాల్సిందిపోయి అవినీతి పరులకు మద్దతుగా మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. లక్డారం ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుతున్నప్పటికీ గతంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని క్రషర్లకు సరైన అనుమతులు లేకుండానే కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. 2023లో 38 క్రషర్ల ద్వారా అక్రమంగా మైనింగ్ జరిగినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. ?380 కోట్ల అక్రమ మైనింగ్‌ను చిన్న విషయంగా చూపించడం సరికాదని వ్యాఖ్యానించారు.ఖాజీపల్లి, కుత్బుల్లాపూర్ సరిహద్దుల్లో ఫైర్ స్టేషన్ పేరుతో ?90 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ఇంద్రేశం, పోచారం ప్రాంతాల్లో భూ కబ్జాలు జరిగాయని, ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులు వేల కోట్ల రూపాయల అక్రమార్జనకు పాల్పడ్డారని విమర్శించారు.ఈ వ్యవహారాలన్నింటిపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రైతులకు పాసుపుస్తకాలు ఇప్పిస్తామని చెప్పి 117 మంది రైతుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారని కూడా ఆరోపించారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అభివృద్ధి నిధులను దుర్వినియోగం చేశారని, 2014తో పోలిస్తే ఎమ్మెల్యే ఆస్తులపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు. అక్రమాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, సిట్ ఏర్పాటు చేయాలని కాటా శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరాలలో భాగంగా కలవగుర్ల ఎన్ఎస్ఎస్ యూనిట్లు రెండు మరియు నాలుగుల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ విభాగము 3 ఆధ్వర్యంలో మల్కాపూర్ లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత వైద్య సదుపాయాలను అందించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరాలలో భాగంగా దత్తత గ్రామాలైన కల్పకూర్ మరియు అంగడిపేట ల ఆధ్వర్యంలో ఎమ్మెన్నార్ డెంటల్ కళాశాల సహకారంతో, డాక్టర్ స్నేహిత బృందము సహాయంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించి, గ్రామంలోని ప్రజలకు, ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులకు దంత పరీక్షలను చేయించడం జరిగిందని తెలిపినారు. డాక్టర్ స్నేహిక దంతాలను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి, బ్రష్ ను ఏ విధంగా వాడాలి, టూత్ పేస్ట్ ను ఏ పరిమాణంలో ఉపయోగించాలి, దంత సంరక్షణ కు తీసుకోవలసిన చర్యలు ఏ విధంగా ఉండాలో వివరంగా విద్యార్థులకు మరియు గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మల్కాపూర్ గ్రామములో కొండాపూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి విద్యార్థులకు టిబి వంటి వ్యాధులు, ఆరోగ్య సంరక్షణ విధానాలు వంటి వాటిని డాక్టర్ అక్షిత వివరంగా వివరించడం జరిగింది. అదేవిధంగా ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ పల్లవి స్త్రీలకు ఎదురయ్యే సమస్యలు వాటికి ప్రభుత్వం అందించే సదుపాయాల వంటి వాటిని వివరంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్ ,డాక్టర్ వాణి, ఎమ్మెన్నార్ వైద్య బృందము డాక్టర్ స్నేహిత, డాక్టర్ రుచిత, డాక్టర్ హిబా, డాక్టర్ అల్ఫిషా, డాక్టర్ అఙ్రా, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్య బృందము డాక్టర్ అక్షిత, ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ బాధ్యత యువతరానిదే



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు రెండు మూడు మరియు నాలుగుల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరాలలో భాగంగా పర్యావరణ పరిరక్షణ యువత పాత్ర అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మొదటి ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహీత మరియు సంగారెడ్డి జిల్లా మాజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అల్లం రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామీణ ప్రజల్లో పర్యావరణము అంటువ్యాధులు, పర్యావరణ సమతుల్యత, సాంఘిక దురాచారాలు వంటి వాటిపై అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని దేశాభివృద్ధిలో యువత పాత్ర ప్రధానమైనదని తెలిపినారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ రీసైకిల్ పద్ధతులను వాలంటీర్లు తెలుసుకొని వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని తెలిపినారు. అనంతరం బిస్లరీ ఆర్గనైజేషన్ అధికారి బాల సైదా బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా ఎటువంటి పునరుత్పత్తులను తయారు చేయవచ్చు విద్యార్థులకు ప్రత్యేకంగా చూపించడమే కాకుండాప్లాస్టిక్ ని తగ్గించాలని, ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేయాలని, క్రమంగా ప్లాస్టిక్ భూతాన్ని ఈ ప్రపంచంలో నుంచి తొలగించవలసిన బాధ్యత యువతరానిదే అని తెలిపినారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్ ప్రొడక్ట్స్ ఏ విధంగా ఉంటాయో తెలపడమే కాకుండా దత్తత గ్రామాలలో ప్లాస్టిక్ డ్రైవ్ను నిర్వహించి ప్లాస్టిక్ చెత్తాచెదారాలను తొలగించడం జరిగింది. ప్లాస్టిక్ పదార్థాలను వాడటం వల్ల జంతు జీవ వృక్ష జలానికి ప్రమాదకరమని వాతావరణ కాలుష్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల పాత్ర ఎక్కువగా ఉంటుంది కాబట్టి వాటిని పూర్తిగా నివారించవలసిన బాధ్యత, వాటిపై ప్రజల్లో అవగాహనను పెంచవలసిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లదేనని తెలిపినారు.సాధారణ విద్యార్థుల కంటే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో సేవా దృక్పథం ఎక్కువగా ఉంటుంది కాబట్టి పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించవలసిన బాధ్యత వాలంటీర్లపైననే ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమార్ డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ వాణి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులైన డాక్టర్ అల్లం రెడ్డి మరియు బాల సైదా బాబు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి టౌన్ లో రోమా ఫాబ్రిక్ వరల్డ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్షిప్‌లో బి అర్ ఎస్ పార్టీ నాయకులు జంపాల్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన రోమా ఫాబ్రిక్ వరల్డ్ షోరూమ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, వ్యాపార రంగం లో




అభివృద్ధి చెందడం ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించి, వారి వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం జరిగే వరకు వదిలిపెట్టం, భూ బాధిత కుటుంబ సభ్యులు..

----అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణానికి అధికారుల అండదండలు

----ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోని డిప్యూటీ కమిషనర్



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండల రెవెన్యూ పరిధిలోని కుందన్ పల్లి గ్రామం సర్వే నెం. 68లో 5 ఎకరాల భూమి ఉండేదని అట్టి భూమిని ఓ వ్యక్తి కబ్జా చేసి ఇతరులకు విక్రయించాడని, ఆ భూమి తమదంటూ చనిపోయిన దశరథం భార్య, కూతుర్లు సోమవారం విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.అట్టి భూమిలో ఎంఎంసీ నుండి గాని, మున్సిపల్ నుంచి గాని ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారని,ఈ అక్రమ నిర్మాణాల పై కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు పనులు నిలిపివేయాలని ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకుండా నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అట్టి భూమిపై మేడ్చల్ జిల్లా కోర్టులో దావా కూడా వేశామని, కోర్టు లో కేసు పెండింగ్‌లో ఉండగా అధికార పార్టీ నాయకులతో అధికారులు కుమ్మక్కయ్యి ఫార్మ్ హౌస్ నిర్మాణ పనులు యధావిధిగా కొనసాగుతున్నాయని వాపోయారు. ఉన్నతాధికారులు మా సమస్యను పట్టించుకొని పరిష్కారం చేయాలని కోరారు.

# జవహర్ నగర్‌లో విద్యా సంక్షోభం -- ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్

**అదనపు కలెక్టర్ డి. విజయేందర్‌కు వినతిపత్రం... స్లమ్ ప్రాంతాల్లో విద్యార్థుల దయనీయ పరిస్థితులపై ఆవేదన**

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో విద్యా సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ మాట్లాడుతూ, జవహర్ నగర్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు లేకపోవడంతో పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని చెత్తను డంప్ చేసే అతిపెద్ద యార్డు ఈ ప్రాంతంలో ఉండటం వల్ల ఇక్కడి ప్రజలు సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందుతున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం జనాభా 24 లక్షలకు పైగా ఉండగా, పాఠశాల విద్యార్థులు 7.5 లక్షల మంది ఉన్నారని యూడైస్ గణాంకాలు సూచిస్తున్నాయి. అయితే, ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం 84 వేల మంది మాత్రమే చదువుతుండగా, ప్రైవేటు పాఠశాలల్లో లక్షల సంఖ్యలో విద్యార్థులు చదువుతున్నారు. ఇది ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసం తగ్గుతున్న సంకేతమని ఆయన అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో 18 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నప్పటికీ, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటం, హైస్కూల్స్ కేవలం రెండే ఉండటం గమనార్హం. మరోవైపు కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలలు ఎక్కువగా ఉండటంతో పేద విద్యార్థులు అవకాశాలు కోల్పోతున్నారు.



గబ్బిలాలపేట బస్తీలో తాత్కాలికంగా నడుస్తున్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. మొత్తం 120 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ, ఆధార్ కార్డులు ఉన్న 62 మందికే అధికారిక నమోదు ఉన్నట్టు తెలిపారు. మధ్యాహ్న భోజనం, హాజరు నమోదు కూడా ఈ సంఖ్యకే పరిమితమవుతున్నాయని ఆరోపించారు. కేవలం మూడు గదుల్లో ఐదు తరగతులు నిర్వహించడం, వర్షాకాలంలో తరగతులు నిలిపివేయడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. పాఠశాలలో త్రాగునీరు, బ్లాక్‌బోర్డులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోంది. టీచర్ల కొరతతో పాటు, డిప్యూటేషన్‌పై వచ్చిన ఉపాధ్యాయులు కూడా త్వరలో వెనక్కి వెళ్లే పరిస్థితి ఉందని తెలిపారు. ప్రాథమిక విద్య పూర్తి చేసిన తర్వాత ఉన్నత పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు లేకపోవడంతో విద్యార్థులు 10 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ప్రమాదకరంగా బస్సుల్లో ప్రయాణిస్తూ కొందరు ప్రమాదాలకు గురవుతున్నారని, పలువురు విద్యార్థులు బాలకార్మికులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఇలాంటి పరిస్థితులు గబ్బిలాలపేటతో పాటు మరో 23 ప్రాంతాల్లో ఉన్నాయని యుఎస్ఎఫ్ఐ పేర్కొంది. ఈ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు కూడా లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. ప్రభుత్వం విద్య కోసం కేటాయించిన 4 ఎకరాల భూమి కోర్టు వివాదాల్లో చిక్కుకుపోయిందని, అదే ప్రాంతంలో ప్రైవేటు సంస్థలకు భూములు లభిస్తున్నాయని విమర్శించారు.

వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకుని, ఆధునిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్, ఉపాధ్యక్షుడు ఖుషి తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి ఫ్లైఓవర్‌కు మోక్షం... ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చొరవతో పనులు తుది దశకు!

**మే 1న ప్రారంభానికి సిద్ధం -- నగర ట్రాఫిక్ సమస్యలకు భారీ ఊరట**




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** హైదరాబాద్ నగర అభివృద్ధికి మరో కీలక మైలురాయి సిద్ధమవుతోంది. బాచుపల్లి ప్రాంతంలో ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫ్లైఓవర్ పనులు ఎట్టకేలకు పూర్తి దశకు చేరుకున్నాయి. బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రత్యేక చొరవ, నిరంతర పర్యవేక్షణతో ఈ ప్రాజెక్ట్ వేగం అందుకుని మే 1న ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగర మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా, అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా 2022 జనవరి 25న ఈ ఫ్లైఓవర్‌కు శంకుస్థాపన జరిగింది. అయితే పలు కారణాలతో పనులు మందగించినా, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేశారు. ప్రస్తుతం ఫ్లైఓవర్ నిర్మాణం తుది దశకు చేరుకోవడంతో స్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే బాచుపల్లి, నిజాంపేట్, కుకట్‌పల్లి ప్రాంతాల మధ్య ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి ప్రయాణం సులభతరం కానుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, "ప్రజల సౌకర్యమే మా లక్ష్యం. బాచుపల్లి ఫ్లైఓవర్ పూర్తితో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది" అని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా మరిన్ని ప్రాజెక్టులను తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. స్థానికులు కూడా ఎమ్మెల్యే చొరవను అభినందిస్తూ, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఫ్లైఓవర్ పూర్తవడం తమకు పెద్ద ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.

# అన్నారం కేసీఆర్ కాలనీలో బోరు ఏర్పాటు పనులకు శంకుస్థాపన



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం 5వ వార్డు కేసీఆర్ కాలనీలో నీటి బోరు ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. వార్డు కౌన్సిలర్ మేడివల్లి మురళి గారి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, కమిషనర్ దశరథ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు కిషన్, సంజీవ రెడ్డి, రాజశేఖర్, చక్రపాణి, కుమార్ గౌడ్, విజయలక్ష్మి, జైపాల్ రెడ్డి గారు పాల్గొన్నారు. అలాగే నాయకులు హుస్సేన్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ , ఆంజనేయులు యాదవ్ గారు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ విభాగాలు రెండు, మూడు మరియు నాలుగు ల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగము వల్ల వచ్చే అనర్థాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్ఐలు బి .సాయిలు రాములు మరియు గోప్య చవాన్లు మాట్లాడుతూ యువత గంజాయి, హిరాయిన్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల శారీరకంగామానసికంగా వ్యక్తి బలహీనపడి అనారోగ్యానికి గురవుతాడని తెలిపినారు. ప్రధానంగా సంగారెడ్డిలో గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగము బారిన పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మత్తుపదార్థాలను అమ్మిన, వినియోగించిన చట్టపరంగా నేరమని, అటువంటి వారిపై చర్యలు ఉంటాయని తెలిపినారు. అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, లైసెన్సు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ మరియు పొల్యూషన్ సర్టిఫికెట్లు కలిగి ఉండడమే కాకుండా వాహనము యొక్క నంబర్ ప్లేట్ ను తప్పనిసరిగా కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారించడానికి తోడ్పడాలని కోరినారు. ప్రజలు సైబర్ నేరస్తుల బారిన పడుతున్నారని, సైబర్ నేరాలపై ప్రజలలో అవగాహన కల్పించవలసిన బాధ్యత యువతరానిదే అని తెలిపినారు. అనంతరం మహిళలను ఏ రూపంలో వేధించిన, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని షీ టీం మెంబెర్ ఎం .సంతోషి తెలిపినారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వర్షపు నీటిని ఏ విధంగా సంరక్షించుకోవాలో వాటర్ ఎయిడ్ ఆర్గనైజేషన్ కు చెందిన కమ్యూనిటీ ఫెసిలిటేటర్ రజిత వాలంటీర్లకు వివరించడం జరిగింది. బిస్లరీ ఆర్గనైజేషన్ కు చెందిన బాలు ఆధ్వర్యంలో కల్వకుర్ మరియు అంగడిపేట గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు బి .సాయిలు, రాములు, గోప్యా చౌహాన్, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు, షీ టీం కు చెందిన ఎం సంతోషి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనే లక్ష్యంగా ఉద్యమిస్తాం - సీఐటీయూ నాయకుడు పుట్ట కృష్ణమా చారి



**చెన్నూరు, మార్చి 30. (వాస్తవ తెలంగాణ న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ సోమవారం రోజున స్థానిక తెలంగాణా తల్లి విగ్రహం ఎదుట సీఐటీయూ నాయకుడు పుట్ట కృష్ణమా చారి ఆశా వర్కర్లతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఆశాలకు ఉద్యగ భద్రతా, ఆశా వర్కర్లకు 18వేల జీతం పెంచి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస జీతాలు ఇవ్వకుండా ఆశాలతో వెట్టిచాకిరీ చేయించుకుంటే ఊరుకోబోమని, ఆశాల హక్కుల సాధనకై నిరంతర పోరాటం చేస్తామని కృష్ణమా చారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి సరోజా, సభ్యులు విజయ, లక్ష్మి, శారద, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సూరారం లో ఉరి వేసుకొని వ్యక్తి మృతి....




**సూరారం, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో కుటుంబ కలహాలు, మద్యం వ్యసనం కారణంగా ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సూరారం రాజీవ్ గాంధీ నగర్‌కు చెందిన పట్నం వెంకటేష్ (53), కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇతనికి భార్య అమృత (43), ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె వివాహం కాగా, కుమారుడు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భార్య అమృత తెలిపిన వివరాల ప్రకారం, వెంకటేష్ మద్యానికి బానిసై తరచూ ఇంటికి మద్యం తాగి వచ్చి ఆమెపై దౌర్జన్యానికి పాల్పడేవాడని, మాటలతో దూషించడం, కొట్టడం లాంటివి చేసేవాడని వెల్లడించింది. మార్చి 29న ఉదయం నుంచి సాయంత్రం వరకు వెంకటేష్ మద్యం సేవిస్తూ ఇంట్లో గొడవ సృష్టించాడని, తాను ఎదుర్కోలేక తన అక్క చంద్రకళకు ఫోన్ చేసి విషయాన్ని తెలియజేసినట్లు తెలిపింది. ఈ సమయంలో వెంకటేష్ తన ప్రవర్తన మార్చుకుంటానని హామీ ఇచ్చినా, మద్యం మత్తులో ఉండటంతో అక్క సలహా మేరకు ఆ రాత్రి ఆమె ఇంటికి వెళ్లింది. ఇదిలా ఉండగా, రాత్రి సుమారు 11:10 గంటల సమయంలో ఇంటికి వచ్చిన కుమారుడు తలుపులు లోపల నుంచి మూసి ఉన్నట్లు గమనించాడు. తలుపులు తెరిచి చూడగా, తన తండ్రి ఫ్యాన్‌కు తాడు కట్టుకుని ఉరివేసుకుని ఉండటం చూసి షాక్‌కు గురయ్యాడు. వెంటనే బంధువులకు సమాచారం ఇచ్చి, కిందికి దించి ప్రాణాపాయం నుంచి కాపాడేందుకు ప్రయత్నించి మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు ఆయనను పరిశీలించి మృతి చెందినట్లుగా ధ్రువీకరించారు. ఈ ఘటనపై భార్య అమృత ఎలాంటి అనుమానం వ్యక్తం చేయలేదని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సూరారం పోలీసులు పేర్కొన్నారు.

# మెగా లోక్ అదాలత్‌లో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ విశేష ప్రతిభ కనబరిచి అగ్రస్థానం కైవసం....




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ఇటీవలి మెగా లోక్ అదాలత్‌లో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ విశేష ప్రతిభ కనబరిచి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 131 కేసులను విజయవంతంగా పరిష్కరించడం ద్వారా జీడిమెట్ల పిఎస్ సిబ్బంది తమ పనితీరుతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా డిసిపి ఎన్. కోటి రెడ్డి, అదనపు డిసిపి పురుషోత్తం, ఏసిపి బాల గంగిరెడ్డి జీడిమెట్ల పోలీస్ సిబ్బందిని అభినందించారు. కేసుల పరిష్కారంలో చూపిన కృషికి గుర్తింపుగా ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్, ఎస్సై నాయుడు సహా నలుగురు కోర్టు సిబ్బందికి ప్రోత్సాహక రివార్డులు అందజేశారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఇంతకుముందు కూడా సైబరాబాద్ కమిషనరేట్ స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించడం గమనార్హం. వరుస విజయాలతో టీమ్ కన్సిస్టెన్సీని నిలబెట్టుకుంటూ ప్రజా సేవలో నిబద్ధతను చాటుతున్నట్లు అధికారులు అభిప్రాయపడ్డారు. లోక్ అదాలత్‌ల ద్వారా కేసుల వేగవంతమైన పరిష్కారం సాధ్యమవుతోందని, దీని వల్ల ప్రజలకు న్యాయం త్వరగా అందుతున్నదని అధికారులు తెలిపారు. ఈ విజయంతో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సైబరాబాద్ పరిధిలో ఆదర్శంగా నిలుస్తూ ఇతర స్టేషన్లకు మార్గదర్శకంగా మారింది.

# వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాల పెంపుకు పునాది... గాజులరామారం సర్కిల్‌లో 99 రోజుల కార్యాచరణకు చర్యలు వేగం

## రోడ్ల పక్కన, పార్కుల్లో నిల్వ గుంతల గుర్తింపు -- నీటి సంరక్షణకు అధికారుల కసరత్తు






**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** పట్టణ ప్రాంతాల్లో భూగర్భ జలాల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ గాజులరామారం సర్కిల్-57లో వేగంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం అధికారులు పలు ప్రాంతాల్లో పర్యటించి వర్షపు నీటిని నిల్వ చేసే గుంతల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించారు. రోడ్ల పక్కన, కాలనీల్లో ఖాళీ స్థలాలు, పార్కుల్లో వర్షపు నీరు నిల్వ అయ్యే ప్రదేశాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ గుంతలను శాస్త్రీయంగా అభివృద్ధి చేసి రేన్‌వాటర్ హార్వెస్టింగ్ విధానంలో వినియోగిస్తే భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని తెలిపారు. అధికారుల ప్రకారం, నగరంలో పెరుగుతున్న కాంక్రీట్ నిర్మాణాల కారణంగా వర్షపు నీరు భూమిలోకి చొరబడకుండా వృథా అవుతోంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రతి ప్రాంతంలో నీటి నిల్వకు అనుకూలమైన ప్రదేశాలను గుర్తించడం జరుగుతోంది.గుర్తించిన ప్రదేశాల్లో త్వరలోనే అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజల సమస్యలకు ప్రజావాణి వేదిక -- తక్కువ ఫిర్యాదులతో ప్రశాంతంగా కార్యక్రమం

## గజులరామారం, జీడిమెట్ల, కొంపల్లి, దుండిగల్ సర్కిళ్లలో ఫిర్యాదుల స్వీకరణ -- రెండు చోట్ల ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాకపోవడం విశేషం







**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే ఈ కార్యక్రమంలో ఈసారి తక్కువ సంఖ్యలో ఫిర్యాదులు రావడం గమనార్హంగా నిలిచింది. జోన్ పరిధిలోని గజులరామారం సర్కిల్‌లో మొత్తం మూడు ఫిర్యాదులు అందగా, అవన్నీ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించినవేనని అధికారులు తెలిపారు. నిర్మాణ అనుమతులు, లేఅవుట్ సమస్యలపై ప్రజలు తమ వినతులను సమర్పించినట్లు వెల్లడించారు. జీడిమెట్ల సర్కిల్-55లో నిర్వహించిన కార్యక్రమంలో ఒక్క ఫిర్యాదు మాత్రమే అందింది. ఆ ఫిర్యాదు శానిటేషన్ విభాగానికి సంబంధించినదిగా నమోదు చేయబడింది. కొంపల్లి సర్కిల్-56 కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే కొంపల్లి సర్కిల్‌లో ఈసారి ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాకపోవడం విశేషంగా నిలిచింది. ఇక దుండిగల్ సర్కిల్ పరిధిలో కూడా ఒక్క ఫిర్యాదు నమోదు కాకపోవడం గమనించదగ్గ అంశంగా మారింది. మొత్తం మీద జోన్‌లో తక్కువ ఫిర్యాదులు రావడం ప్రజల సమస్యలు కొంతవరకు పరిష్కారమవుతున్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# శుభ్రతపై కఠిన చర్యలు... కొంపల్లి లో జోనల్ కమిషనర్ పర్యటన


## నిర్మాణ వ్యర్థాల తొలగింపుపై ఆదేశాలు -- ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ జోన్‌లో పరిశుభ్రత ప్రమాణాలను మరింత బలోపేతం చేయడానికి జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ సోమవారం కొంపల్లి సర్కిల్-56 పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సాయిబాబా నగర్, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో కొనసాగుతున్న శానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారించిన కమిషనర్, వీటి ఎత్తివేత పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా సమయానికి పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అధికారుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణా రెడ్డి సంబంధిత విభాగాల అధికారులతో కలిసి జరుగుతున్న పనుల పురోగతిని కమిషనర్‌కు వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుభ్రత ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, సిబ్బంది క్రమం తప్పకుండా ప్రదేశాల్లో ఉండి పనులు సమర్థవంతంగా నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో డి ఈ తిరుపతి, ఏ ఈ కృప, శానిటేషన్ పర్యవేక్షకుడు కె. పోతా రెడ్డి తదితర మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. జోన్‌లో పరిశుభ్రతపై ఎలాంటి రాజీ ఉండదని, నిర్లక్ష్యం కనబరిస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

# జీడిమెట్లలో పరిశుభ్రతకు పునాది... 99 రోజుల కార్యాచరణలో అవగాహన జోరు చెత్త వేయొద్దని హెచ్చరిక బోర్డులు



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలవుతున్న 99 రోజుల కార్యాచరణలో జీడిమెట్ల సర్కిల్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యం పెరుగుతోంది. 25వ రోజు సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు స్థానికంగా విశేష స్పందనను రాబట్టాయి. అధికారులు, నివాస సంఘాల ప్రతినిధులు కలిసి పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడంపై దృష్టి సారించారు. చెత్త వేయరాదని సూచించేలా కీలక ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారేయకుండా, మున్సిపాలిటీ నిర్ణయించిన ప్రదేశాల్లోనే వేయాలని సూచిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇదే సమయంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి వీధులు, కాలనీలు, ప్రజా ప్రదేశాలను పూర్తిగా శుభ్రపరిచారు. పరిశుభ్రత ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా శానిటేషన్ సిబ్బంది విస్తృతంగా పనిచేశారు. ఈ చర్యలతో ప్రాంతంలో పరిశుభ్రతకు కొత్త దిశ ఏర్పడిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్-55 ఉప కమిషనర్ డి. శంకర్ సింగ్, ఘన వ్యర్థాల నిర్వహణ విభాగ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ హుస్సేన్, శానిటేషన్ సిబ్బంది, నివాస సంఘాల సభ్యులు పాల్గొన్నారు. పరిశుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని అధికారులు స్పష్టం చేశారు. చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లో వేయడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని, అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గాజులరామారంలో ఆస్తి పన్ను వసూళ్లకు కఠిన చర్యలు

**బకాయిలు చెల్లించని వారి ఆస్తుల జప్తు -- మార్చి 31లోపు 90% డిస్కౌంట్ వినియోగించుకోవాలని డిప్యూటీ కమిషనర్ సూచన**




**గాజులరామారం, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు......** గాజులరామారం సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లను వేగవంతం చేయడానికి అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. సోమవారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో నాలుగు డాకెట్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పన్నులు చెల్లించకుండా ఉన్న పలు ఆస్తులను గుర్తించి, వాటిపై జప్తు చర్యలు చేపట్టడం జరిగింది. పన్ను బకాయిలు చెల్లించని యజమానులపై ఈ చర్యలు తీసుకోవడం ద్వారా మిగతా వారికి హెచ్చరికగా నిలిచేలా అధికారులు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, ఆస్తి పన్ను చెల్లింపులకు మార్చి 31 చివరి తేదీగా నిర్ణయించబడిన నేపథ్యంలో, పాత బకాయిలు ఉన్న పన్ను దాతలు ప్రభుత్వం అందిస్తున్న 90 శాతం డిస్కౌంట్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పన్నులు చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొని వసూళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించారు. అధికారులు చేపడుతున్న ఈ చర్యలతో గాజులరామారం ప్రాంతంలో ఆస్తి పన్ను వసూళ్లు మరింత వేగవంతం కానున్నాయి.

# వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుదాం.. - మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 11, 12 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ సోమవారం పర్యటించారు. వార్డుల్లో నెలకొన్న వివిధ ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, కాలనీవాసులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న అంతరాయాలు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల నిలుస్తున్న మురుగు నీరు, అపరిశుభ్రంగా ఉన్న కాలువలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, డ్రైనేజీ, నీటి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులతో సమన్వయం చేసి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సత్యనారాయణ, కాలనీవాసులు సికేజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల వైస్ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డికి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ గారు, కమిషనర్ దశరథ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మురళి, కిషన్, సంజీవ రెడ్డి, రాజశేఖర్, చక్రపాణి, కుమార్ గౌడ్, విజయలక్ష్మి, జైపాల్ రెడ్డి నాయకులు హుస్సేన్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, ఆంజనేయులు యాదవ్ ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# అత్తను హతమార్చిన కోడలు: 24 గంటల్లోనే కేసును ఛేదించిన గాంధారి పోలీసులు!

**వాస్తవ తెలంగాణ** :కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30: నమ్మించి గొంతు కోసింది.. అత్తను అత్యంత కిరాతకంగా చంపి, ఏమీ ఎరగనట్లుగా డ్రామా ఆడింది. కానీ, గాంధారి పోలీసుల నిశిత విచారణలో ఆ కోడలే నేరం చేసినట్లు తెలిసింది. సీతాయిపల్లి గ్రామంలో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితురాలిని కటకటాల్లోకి నెట్టారు పోలీసులు తేదీ: 28-03-2026 నాడు ఫిర్యాదురాలు సజ్జనపల్లి శాంతవ్వ, భర్త కాశిరాం, వయసు 55 సంవత్సరాలు, నివాసం భవానిపేట్ గ్రామం, లింగంపేట్ మండలం వారు ఫిర్యాదు చేయగా, ఆమె అన్న కొడుకు బాలరాజు ద్వారా తమ తల్లి రుక్మవ్వ (సీతాయిపల్లి గ్రామం) మరణించిన విషయం ఉదయం సుమారు 7:00 గంటలకు తెలియజేయబడినది. వెంటనే ఫిర్యాదురాలు భవానిపేట్ నుండి సీతాయిపల్లి గ్రామానికి వెళ్లి తన తల్లిని పరిశీలించగా, తల వద్ద రక్తస్రావం ఉండడం గమనించబడింది. అదేవిధంగా చెవి కమ్మలు, మెడలో ఉన్న బంగారు గుండ్లు కనిపించకపోవడం, ఇంట్లో వస్తువులు చెల్లాచెదురుగా ఉండడం గుర్తించబడినది. ఈ విషయంపై అనుమానం వ్యక్తం చేస్తూ, ఫిర్యాదురాలు తన వదిన కోటవ్వను ప్రశ్నించగా, బాధితురాలు కిందపడడంతో తలకు గాయం అయ్యి చనిపోయిందని తెలిపినది. అయితే మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు మృతదేహానికి స్నానం చేయించే సమయంలో తలకు ఏదో ఆయుధంతో కొట్టినట్లుగా, ఎడమ వైపు తీవ్ర గాయం ఉన్నట్లు గుర్తించబడింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఫిర్యాదురాలు తన తల్లి మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ, గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉండవచ్చని గాంధారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి కేసులో జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో యెల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో సీఐ సదాశివనగర్ గారు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును



వేగవంతం చేయగా, మృతురాలి కోడలు అయిన కావటి కోటవ్వపై అనుమానం వ్యక్తం చేసి, సదాశివనగర్ సీఐ సంతోష్, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు ఘటన స్థలానికి చేరుకొని, అనంతరం హత్యకు గల వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకొని నిందితురాలు అయిన మృతురాలి కోడలు కోటవ్వను అదుపులోకి తీసుకుని విచారించగా, కోటవ్వ రాయితో రుక్మవ్వను తలపై కొట్టి చంపి, ఆమె మెడలో ఉన్న సుమారు 1.5 తులాల బంగారు గుండ్లు మరియు బంగారు కమ్మ దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైనది. కేసు వివరాల్లోకి వెళితే, గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామానికి చెందిన కావటి రుక్మవ్వ (73)కు ముగ్గురు కుమారులు కలరు. ముగ్గురు కుమారుల్లో పెద్ద కుమారుడు, నడిపి కుమారుడు మృతి చెందగా, చిన్న కుమారుడు హైదరాబాదులో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇందులో నడిపి కుమారుడైన భూమయ్య భార్య అయిన కోటవ్వకు మృతురాలు రుక్మవ్వతో అనేకసార్లు బంగారం, డబ్బుల విషయాలలో గొడవలు జరిగేవి. గత కొన్ని రోజుల క్రితం కోడలు అత్తను డబ్బులు అడగగా ఇవ్వకపోవడంతో కక్ష పెంచుకొని, అత్త దగ్గర ఉన్న బంగారం మరియు నగదును కాజేయాలనే ఉద్దేశంతో, తేదీ 28-03-2026 రాత్రి డబ్బులు ఇవ్వలేదని మరియు దూషించిందని కోపంతో, కోడలు తెల్లవారుజామున అత్త పడుకున్న ఇంటికి వెళ్లి రాయితో తలపై దాడి చేసి హత్య చేసింది. హత్య అనంతరం ఘటనను బయటపడకుండా ఉండేందుకు రక్తపు ఆనవాళ్లను తుడిచేసి, బంగారు ఆభరణాలు దొంగిలించింది. నిందితురాలి వివరాలు: కావటి కోటవ్వ, భర్త: భూమయ్య, వయసు 63 సంవత్సరాలు, నివాసం సీతాయిపల్లి గ్రామం. నిందితురాలి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నవి: 13.8 గ్రాముల బంగారు గుండ్లు మరియు 1.2 గ్రాముల బంగారు చెవి కమ్మ ఒకటి. నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడమైనది. కేసును అత్యంత వేగంగా ఛేదించిన సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు, మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రవి కుమార్, కానిస్టేబుల్ లు సాందీప్ జానకిరాము, లను జిల్లా ఎస్పీ గా ప్రత్యేకంగా అభినందించారు.


# కామారెడ్డి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ద్వారా పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.15,000 జరిమానా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్

**వాస్తవ తెలంగాణ** : కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30: యెల్లారెడ్డి పోలీసుల పకడ్బందీ దర్యాప్తు - సాక్ష్యాధారాలతో నిరూపితమైన నేరం చిన్నారులపై దారుణాలకు తావులేదు -- చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు బాధితురాలికి భరోసా - నేరస్తుడికి శిక్ష: అంకితభావంతో పనిచేసిన అధికారులను అభినందించిన కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ చిన్నారుల రక్షణే మన అందరి బాధ్యత! 2025లో నమోదైన కేసులో 2026లోనే నిందితుడికి 20 ఏళ్ల శిక్ష పడటం కామారెడ్డి పోలీసుల నిబద్ధతకు నిదర్శనం. అఘాయిత్యాలకు ఒడిగట్టే నేరస్తులు ఎంతటి వారైనా చట్టం నుండి తప్పించుకోలేరని ఈ తీర్పు నిరూపించింది. బాధితులకు అండగా ఉండి, సత్వర న్యాయం అందించడమే మా ప్రథమ కర్తవ్యం అని జిల్లా ఎస్పి శ్రీ రాజేష్ చంద్ర ఐపిఎస్ తెలిపారు. ఫిర్యాదురాలు తేదీ 25-02-2025 రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో తన కూతురు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిలో నిద్రించారు. మరుసటి రోజు తేదీ 26-02-2025 ఉదయం సుమారు 4:00 గంటలకు లేచి చూడగా, తన కూతురు ఇంటిలో కనిపించలేదు. వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువులు మరియు తెలిసిన వారి వద్ద వెతికినా ఎటువంటి ఆచూకీ లభించలేదు. అనంతరం ఫిర్యాదురాలు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు వివరాల్లోకి వెళితే: గండి మాసానిపేట గ్రామానికి చెందిన చెర్ల ప్రశాంత్ (24 సం॥, తండ్రి: కాంతయ్య) అనే వ్యక్తి, బాధితురాలికి బంధువు. కుటుంబ సమస్యల వల్ల తన భార్యతో వేరుగా జీవిస్తున్న అతడు, తన స్వార్థ ప్రయోజనాల కోసం 10వ తరగతి చదువుతున్న అమాయక బాలికను లక్ష్యంగా చేసుకున్నాడు. పరిచయం పెంచుకుంటూ, ప్రేమ



పేరుతో మాయమాటలు చెప్పి, "నిన్ను పెళ్లి చేసుకుంటాను" అని నమ్మబలికాడు. అతని మాటలను నమ్మిన ఆ బాలిక, తనకేం జరుగుతుందో అర్థం చేసుకోలేని వయసులో ఉండటంతో అతని వలలో పడిపోయింది. ఇదే అవకాశంగా తీసుకున్న నిందితుడు, పలుమార్లు ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగని నిందితుడు, ముందస్తు ప్రణాళికతో బాధితురాలిని పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఫోన్ ద్వారా సంప్రదించి, 26-02-2025 తెల్లవారుజామున సుమారు 5:00 గంటల సమయంలో ఇంటి బయటకు రావాలని చెప్పాడు. అతని మాటలు నమ్మిన బాధితురాలు బయటకు రాగానే, ఆమెను తనతో పాటు హైదరాబాద్‌కు తీసుకెళ్లాడు. అక్కడ కొంతకాలం వివిధ ప్రదేశాల్లో ఉంటూ, తన వికృత చర్యలను కొనసాగించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి, చివరకు హైదరాబాద్‌లో బాధితురాలిని గుర్తించి సురక్షితంగా రక్షించారు. అనంతరం బాధితురాలు వాంగ్మూలం ఆధారంగా నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. బాధితురాలు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలను విచారించి నిందితుడు చెర్ల ప్రశాంత్, 24 సం: (తండ్రి: కాంతయ్య, గండి మాసానిపేట (గ్రామం)ను అరెస్ట్ చేశారు. అనంతరం అన్ని రకాల సాక్ష్యాధారాలు సేకరించి పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వా పరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన గౌరవ జిల్లాలోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు (రేప్ & పోక్సో కేసుల విచారణ కోర్టు (జిల్లా న్యాయమూర్తి) డా. సి హెచ్.వి వి ఆర్ వరప్రసాద్ కేసు రుజువు అయిందని తేల్చి, నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 15,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు, బలమైన సాక్ష్యాల సమర్పణతో సమర్థంగా విచారణ చేసిన అప్పటి డీఎస్పీలు ఏ. శ్రీనివాసులు, ఎస్. శ్రీనివాస్ రావు (ప్రస్తుత ), పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. శేషు , కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్‌హెచ్ఓ శ్రీ బి. మహేష్ , సీఐ శ్రీ డి. రాజా రెడ్డి, డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ యస్. సాయిలు గారిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారం చేయాలి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్



**వాస్తవ తెలంగాణ** :సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 30. సూర్యాపేట జిల్లా వార్డు సమస్యల పరిష్కారంలో పాలక మండలి కీలక పాత్ర, ఆదాయ వనరులు పెంచి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి,పన్నులు, బిల్లుల వసూళ్లలో ప్రజలను చైతన్యపరచాలి.....కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.సూర్యాపేట.జిల్లా కేంద్రంలో సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం స్థానిక రవి మహల్ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అధ్యక్షతన నిర్వహించిన పురపాలక సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్, 2026-27 ముసాయిదా బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పరిష్కరించడం మున్సిపల్ పాలక మండలి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.నూతన పాలక మండలి తొలి సమావేశంలోనే రూ.107.30 లక్షలతో తో బడ్జెట్ రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ బడ్జెట్ లక్ష్యాలకు అనుగుణంగా మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంపొందించి పట్టణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పట్టణంలో పరిశుభ్రత నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.రోడ్లు, మురికి కాలువలు, కల్వర్టులు, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మహిళల భద్రత, సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.మున్సిపాలిటీకి రావలసిన ఇంటి పన్ను, నల్లా బిల్లులు, ఇతర బకాయిల వసూళ్లలో ప్రజలను చైతన్యపరచి సమయానికి చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు. అక్రమ భవన నిర్మాణాలను అరికట్టి, మున్సిపాలిటీకి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా మున్సిపాలిటీ ఆస్తులను పరిరక్షించడంపై దృష్టి సారించాలని, గతంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో సూర్యాపేట మున్సిపాలిటీ సాధించిన గుర్తింపును తిరిగి సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి మొరిశెట్టి నివేదిత లక్షాధి, వైస్ ఛైర్పర్సన్ యం. డి. షఫీ ఉల్లా, కమీషనర్ సి. ఎచ్. హన్మంతరెడ్డి, మున్సిపల్ పాలక మండలి సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

